# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 334 | పేజీలు: 6 | వెల: రూ.4/- | శుక్రవారం 11 జులై 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## బనకచర్లకు జీఆర్ఎంబీ బ్రేకులు!

### పోలవరానికి మళ్లీ టీఏసీ అనుమతి తీసుకోవాలి

**న్యూఢిల్లీ, జులై 10 (నమస్తే ఉదయం)**



కొండ నాలుకకు మందేస్తే.. ఉన్న నాలుక ఊడిందన్న చందంగా తయారైంది ఏపీలో బనకచర్ల, పోలవరం ప్రాజెక్టుల పరిస్థితి. ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును చేపడితే.. అంతకుముందే నిర్మాణమవుతున్న పోలవరం ప్రాజెక్టుకు మళ్లీ సాంకేతిక సలహా కమిటీ (టీఏసీ) అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ) తేల్చిచెప్పింది.

# తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయం



### స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

### అందుకు అనుగుణంగా ఆర్డినెన్స్

### ఆ తరవాత స్థానిక ఎన్నికల నిర్వహణ

### తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయం

### వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, పొన్నం

**హైదరాబాద్, జులై 10 (నమస్తే ఉదయం)**

తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుకు ఆర్డినెన్స్ ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. వీటి ఆధారంగానే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. కేబినేట్ విశేషాలలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. రిజర్వేషన్ల అమలుకు 2018లో తెచ్చిన చట్టాన్ని సవరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. క్యాబినెట్ భేటీ ముగిసిన అనంతరం సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు,వాకిటి శ్రీహరితో కలిసి పొంగులేటి మీడియాతో మాట్లాడారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మాట ఇచ్చామని.. ఈ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపామన్నారు. ఈ బిల్లుకు అనేక కొర్రీలు పెట్టారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో లీగల్ సమస్యలు రాకుండా అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడామన్నారు. 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని తెలిపారు. డెడికేషన్ కమిషన్ ద్వారా రిజర్వేషన్ ప్రాసెస్ పూర్తి చేస్తుందని వివరించారు. 2018లో ఉన్న చట్టాన్ని ఆర్డినెన్సు ద్వారా సవరించాలని కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరినప్పటి నుంచి మొత్తం 19 కేబినెట్ సమావేశాలు ..మిగతా 2లో



## హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావుకు రిమాండ్

### కొంపముంచిన సన్‌రైజర్స్ టికెట్ల వ్యవహారం!

### జగన్మోహన్ రావుతో పాటు మరో నలుగురికి రిమాండ్

### హెచ్‌సీఏలో నిధుల దుర్వినియోగంపై సీఐడీ విచారణ

### సన్‌రైజర్స్ ఫ్రాంఛైజీ లేఖ తర్వాతే కదిలిన డొంక

**హైదరాబాద్, జులై 10 (నమస్తే ఉదయం)**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు జగన్మోహన్ రావుతో పాటు మరో నలుగురికి మల్కాజ్‌గిరి కోర్టు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. హెచ్‌సీఏ అధ్యక్ష ఎన్నికల్లో చోటుచేసుకున్న అక్రమాలపై జగన్మోహన్‌రావుతో పాటు ట్రెజరర్ శ్రీనివాసరావు, సీఈఓ సునీల్, జనరల్ సెక్రటరీ రాజేందర్ యాదవ్, ఆయన భార్య కవితలను సీఐడీ అరెస్ట్ చేసింది. హెచ్‌సీఏ నిధులను దుర్వినియోగం చేసినట్లు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ధరమ్ గురవారెడ్డి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన సీఐడీ.. ఆ తర్వాత వారిని అరెస్టు చేసింది. శ్రీ చక్ర క్రికెట్ క్లబ్ నిర్వహిస్తున్న కవిత జగన్మోహన్ రావకు మద్దతుగా గౌలిపురా క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కృష్ణ యాదవ్ సంతకం ఫోర్జరీ చేశారు. ఆ పత్రాలను ఉపయోగించి జగన్మోహన్‌రావు హెచ్‌సీఏ అధ్యక్షుడయ్యారు. హెచ్‌సీఏ అధ్యక్షుడు అయిన తర్వాత భారీ మొత్తంలో నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ..మిగతా 2లో

# బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్.. ఈడీ కేసులు



### విజయ్ దేవరకొండ, రానా సహా 29 మందిపై ఈడీ కేసు

**హైదరాబాద్, జులై 10 (నమస్తే ఉదయం)**

హైదరాబాద్: బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్లకు సంబం ధించి 29 మంది సినీ సెలబ్రిటీలు, కంపెనీలపై ఈడీ కేసులు నమోదు చేసింది. సినీ నటులు విజయ్ దేవరకొండ, రానా, మంచు లక్ష్మి, ప్రకాశ్‌రాజ్, నిధి అగర్వాల్, అనన్య నాగళ్ల, శ్రీముఖి తదితరులపై సైబరాబాద్ పోలీసుల ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ విచారణ జరపనుంది. సినీ సెలబ్రిటీలు, యూట్యూబర్స్, ఇన్‌ఫ్లూయెన్సర్లను పీఎంఎల్ఏ కింద విచారించనుంది. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన వ్యవహారంలో యాంకర్లు, బుల్లితెర నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల నుంచి సినీ ప్రముఖుల వరకూ అందరిపైనా ఇప్పటికే ..మిగతా 2లో



2

## ఐదేళ్లు నేనే ముఖ్యమంత్రి

### ఆ విషయం డీకే శివకుమారే చెప్పారు: సిద్ధరామయ్య

### కర్ణాటకలో ఐదేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని సిద్ధరామయ్య వ్యాఖ్య

## తెలంగాణ జాగృతి పోరాట ఫలితమే 42 శాతం రిజర్వేషన్లు

### కేబినెట్ నిర్ణయాన్ని స్వాగతించిన ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, జులై 10 (నమస్తే ఉదయం)**



తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వాగతించారు. ఈ మేరకు గురువారం ఆమె 'ఎక్స్' వేదికగా తన స్పందనను తెలియజేస్తూ ప్రభుత్వ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాన్ని సవరించి బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్న ప్రభుత్వ వైఖరిని ఆమె ప్రశంసించారు. ఈ దిశగా అవసరమైన చర్యలను ప్రభుత్వం తక్షణమే ప్రారంభించాలని ఆమె కోరారు. ఈ నిర్ణయం తెలంగాణలోని బీసీల విజయమని కవిత అభివర్ణించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తెలంగాణ జాగృతి సంస్థ మొదటి నుంచి బలంగా డిమాండ్ చేస్తోందని, కేబినెట్ తాజా నిర్ణయం తమ పోరాటానికి లభించిన స్పష్టమైన విజయమని ఆమె పేర్కొన్నారు.

## మరోమారు ఆస్పత్రిలో చేరిన కేసీఆర్




**హైదరాబాద్, జులై 10 (నమస్తే ఉదయం)**

మాజీ సీఎం, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ మరోమారు ఆస్పత్రిలో చేరారు. సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో వైద్యపరీక్షల కోసం చేరారు. వైద్యుల సూచన మేరకు ఆయన అడ్మిట్ అయ్యారు. కేసీఆర్‌కు మరోసారి డాక్టర్లు వైద్య పరీక్షలు చేస్తున్నారు. ఈ నెల 3న కూడా ఆయన యశోద ఆసుపత్రిలో చేరారు. అప్పుడు బ్లడ్ షుగర్, సోడియం స్థాయిలు మానిటర్ చేయడానికి రెండ్రోజులు ఆసుపత్రిలోనే ఉండాలని వైద్యులు సూచించారు. ఆరోగ్యం కుదుటపడటంతో ఈనెల 5న డిశ్చార్జి అయ్యారు. వారం రోజుల పాటు- విశ్రాంతి తీసుకోవాలని, తర్వాత తర్వాత పరీక్షలు చేయాల్సి ఉంటు-ందని డిశ్చార్జి సమయంలో వైద్యులు తెలిపారు. ఈక్రమంలో వైద్య పరీక్షల కోసం కేసీఆర్ మళ్లీ యశోద ఆసుపత్రిలో చేరారు. కెసిఆర్ వరుసగా ఆస్పత్రిలో చేరడంపై బిఆర్ఎస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

## ఢిల్లీలో 4.4 తీవ్రతతో భూకంపం

**న్యూఢిల్లీ, జులై 10 (నమస్తే ఉదయం)**

ఢిల్లీ, దేశ రాజధాని నగర ప్రాంతం గురువారం భూకంపంతో వణికింది. హర్యానాలోని ఝజ్జర్‌లో దీని కేంద్రం ఉంది. ఈ భూకంపం గురువారం ఉదయం 9.04 గంటలకు 10 కి.మీ. లోతులో సంభవించింది. దీని తీవ్రత భూకంప లేఖినిపై 4.4గా నమోదైనట్లు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సీస్మాలజీ తెలిపింది. భూకంపం రావడంతో ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్‌లలో ఇండ్లు, కార్యాలయాల్లోని ఫ్యాన్లు, కంప్యూటర్లు, ఇతర వస్తువులు అకస్మాత్తుగా కదలడంతో జనం బయటకు పరుగులు తీశారు. ఝజ్జర్ నుంచి 200 కి.మీ. పరిధిలోని గురుగ్రామ్, రోహతక్, దాద్రి, మీరట్, బహదూర్‌గఢ్‌లలో కూడా ప్రకంపనలు కనిపించాయి.





## షేక్ హసీనాను అప్పగించండి

### భారత్‌కు బంగ్లాదేశ్ ప్రభుత్వం మరోసారి విజ్ఞప్తి

### భారత్ తన మనస్సాక్షితో వ్యవహరించాలన్న మహ్మద్ యూనస్ ప్రభుత్వం

2

# తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయం

**మొదటి పేజీ తరువాయి...**

జరిగాయని గుర్తు చేశారు. నేటి వరకు 23 శాఖలకు సంబంధించి 327అంశాలపై ఈ కేబినెట్లలో చర్చ జరిగిందని వివరించారు. 321 అంశాలను కేబినెట్ ఆమోదించింద న్నారు. కేబినెట్ ఆమోదించిన అన్ని అంశాల అమలుపై ఈ రోజు సమావేశంలో చర్చించామని తెలిపారు. కేబినెట్ ఆమోదించిన 96 శాతం అంశాలు అమలులోకి వచ్చాయని వివరించారు. మళ్లీ జులై 25న కేబినెట్ సమావేశం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రతి మూడు నెలకొకసారి కేబినెట్ నిర్ణయాలపై చర్చిస్తామ న్నారు. ఇక అమిత్, సెయింట్ మేరీ విద్యా సంస్థలను యూనివర్సిటీలుగా గుర్తిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. రాష్ట్రంలో గోశాలలకు కొత్త పాలసీ తీసుకు వస్తున్నట్లు- వివరించారు. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల భూ సేకరణ పూర్తి చేయాలని కూడా నిర్ణయించామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ అంశంలో న్యాయ సమస్యలపై చర్చించేందుకు రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌ను ఈ కేబినెట్ సమావేశానికి ఆహ్వానించామన్నారు. ఆయనతో ఈ అంశంపై చర్చించామని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం.. మార్చిలోపు మరో లక్ష ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయ్యాలని నిర్ణయించామని చెప్పారు. దేశానికే ఆదర్శంగా రాష్ట్రంలో కులగణనను విజయవంతంగా పూర్తిచేశాం అని పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 17వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చేందుకు జాబ్ క్యాలెండర్ సిద్ధంగా ఉందన్నారు. మార్చిలోపు లక్ష ఉద్యోగాలు ఇచ్చేందుకు మంత్రివర్గంలో నిర్ణయించామని తెలిపారు. ఇప్పటికే 60వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. గోశాల పాలసీపై చర్చ చేశామని చెప్పారు. ఎంకేపల్లి, యాదగిరిగుట్ట, వేములవాడలలో అత్యాధునిక గోశాలలు నిర్మించాలని నిర్ణయించామన్నారు. 82 కోట్ల చేప పిల్లలను



ఈసారి చెరువుల్లో పెంచడానికి రూ. 120 కోట్లు- విడుదల చేశామని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. గతంలో పదేళ్లపాటు- రిజర్వేషన్లు అమలయ్యేలా చేసిన చట్టానికి సవరణ చేయాలని కూడా ఈ కేబినెట్‌లో నిర్ణయించారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ చట్టంలో సవరణలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. దీనికి సంబంధించిన ఆర్డినెన్స్‌ను త్వరలో జారీ చేయాలని యోచిస్తోంది. ఇదే కారణంగా రాష్ట్ర అసెంబ్లీని ప్రోరోగ్ చేసినట్లు సమాచారం. అలాగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని నిర్వహించే దిశగా ప్రభుత్వం ఆలోచనలో ఉంది. ఇకపై హైకోర్టు ఆదేశాల ప్రకారం, సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కేబినెట్‌లో ఈ అంశంపై కూడా కీలక చర్చ జరిగినట్టు తెలుస్తోంది. వర్షాకాలం ప్రారంభమై ఉన్న నేపథ్యంలో, భారీ వర్షాలు, వరదల పరిస్థితులను ఎదుర్కొనడంలో అవసరమైన ముందస్తు చర్యలు, సహాయ చర్యల అమలుపై కూడా ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. గత కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించడంతో పాటు-, ఇప్పటికే చేపట్టిన కార్యక్రమాల పురోగతిపై కూడా మంత్రివర్గం సమీక్షించింది.




## పీహెచ్‌డీలను మించిన మేధస్సుతో...
# ‘గ్రోక్-4’ వచ్చేసింది

**ఎలాన్ మస్క్ ఎక్స్‌ఏఐ నుంచి కొత్త చాట్‌బాట్ ‘గ్రోక్ 4’ విడుదల**

**గతంలో జాత్యహంకార వ్యాఖ్యలు చేసి తీవ్ర వివాదాల్లో చిక్కుకున్న గ్రోక్**

**కొత్త వెర్షన్‌కు పీహెచ్‌డీ స్థాయి మేధస్సు ఉందని చెబుతున్న మస్క్**

**భవిష్యత్తులో కొత్త టెక్నాలజీలు, ఫిజిక్స్ కూడా కనుగొంటుందని ధీమా**

**ప్రీమియం సబ్‌స్క్రిప్షన్‌తో నెలకు 300 డాలర్ల భారీ ధర**

**న్యూఢిల్లీ, జులై 10 (నమస్తే ఉదయం)**

టెక్ దిగ్గజం ఎలాన్ మస్క్‌కు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంస్థ ఎక్స్‌ఏఐ (%ఇూా×%), తన సరికొత్త ఏఐ చాట్‌బాట్ ‘గ్రోక్ 4’ను విడుదల చేసింది. అయితే, దీని పాత వెర్షన్ చేసిన జాత్యహంకార, యూదు వ్యతిరేక వ్యాఖ్యల వివాదం ఇంకా చల్లారకముందే ఈ కొత్త వెర్షన్‌ను తీసుకురావడం, దీనిపై మస్క్ భారీ అంచనాలు ప్రకటించడం టెక్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

ఎక్స్ వేదికగా జరిగిన ఒక లైవ్‌స్ట్రీమ్‌లో మస్క్, తన ఎక్స్‌ఏఐ బృందంతో కలిసి ఈ కొత్త చాట్‌బాట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “గ్రోక్ 4కు పీహెచ్‌డీ స్థాయి కంటే ఎక్కువ మేధస్సు ఉంది. కొన్నిసార్లు సాధారణ విషయాలను గ్రహించడంలో విఫలమైనా, అకడమిక్ అంశాల్లో దీని అవగాహన అమోఘం... పీహెచ్‌డీ స్థాయి వ్యక్తులు విఫలమైన అంశాల్లో గ్రోక్-4 రాణిస్తుంది” అని పేర్కొన్నారు. ఈ ఏడాది చివరికల్లా ఇది కొత్త టెక్నాలజీలను, రాబోయే రెండేళ్లలో కొత్త భౌతిక శాస్త్రాన్ని కూడా కనుగొనగలదని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

గతంలో గ్రోక్ చాట్‌బాట్, నియంత హిట్లర్‌ను పొగడటంతో పాటు, యూదులను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిందని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. ఒక యూదు ఇంటిపేరు ఉన్న వ్యక్తిని ఉద్దేశించి జాతి వివక్ష వ్యాఖ్యలు చేయడం, తనను తాను ‘మెకాహిట్లర్’ అని అభివర్ణించుకోవడం వంటి పోస్టులు దుమారం రేపాయి. ఈ వివాదాల కారణంగా పాత పోస్టులను తొలగించిన కొద్ది రోజులకే ఇప్పుడు కొత్త వెర్షన్‌ను విడుదల చేయడం గమనార్హం.

ఈ కొత్త ‘గ్రోక్ 4’ చాట్‌బాట్ ఎక్స్ ప్లాట్‌ఫామ్‌లో ప్రీమియం సేవగా అందుబాటులో ఉంటుంది. దీని అత్యాధునిక ఫీచర్లను పొందాలంటే నెలకు 300 డాలర్లు (సుమారు రూ. 25,000) చెల్లించి ‘ప్రో’ సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. క్లిష్టమైన అంశాలను సైతం ఇది విశ్లేషించగలదని, సోర్స్ కోడ్‌ను కాపీ పేస్ట్ చేస్తే అందులోని తప్పులను కూడా సరిదిద్దగలదని మస్క్ తెలిపారు.

# బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్.. ఈడీ కేసులు

**మొదటి పేజీ తరువాయి...**

తెలంగాణ పోలీసులు కేసులు నమోదు చేశారు. నటులు రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి, ప్రణీత, నిధి అగర్వాల్, అనన్య నాగళ్ల, వైకాపా అధికార ప్రతినిధి శ్యామల, బుల్లితెర నటులు, ఇన్‌ఫ్లుయెన్సర్లు శ్రీముఖి, వర్షిణి సౌందరరాజన్, సిరి హనుమంతు, వసంతి కృష్ణన్, శోభాశెట్టి, అమృతాచౌదరి, నయనిపావని, నేహాపఠాన్, పండు, పద్మావతి, ఇమ్రాన్‌ఖాన్, విష్ణుప్రియ, హర్షసాయి, భయ్యా సన్నీయాదవ్, టేస్టీ తేజ, రీతూచౌదరి, బండారు సుప్రీత తదితరుల పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. బీఎన్ఎస్‌లోని 318(4), 112, రెడ్‌విత్ 49, తెలంగాణ గేమింగ్ యాక్ట్‌లోని 3, 3(ఎ), 4 సెక్షన్లు, ఐటీ చట్టం 2000, 2008లోని 66డి సెక్షన్ల కింద ఈ కేసు నమోదైంది. హైదరాబాద్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు చేయనుంది. చట్టవిరుద్ధ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలంటూ సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు విస్తృతంగా ప్రచారం చేశారని ఆరోపణలున్నాయి. ఇందుకు వారు భారీగా కమీషన్, పారితోషికం తీసుకున్నారని పలువురు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ యాప్‌ల కారణంగా అప్పులపాలై అనేక మంది ఆత్మహత్యలు చేసుకోగా, చాలా కుటుంబాల్లో ఆర్థిక సంక్షోభం నెలకొందని పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

# హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావుకు రిమాండ్

**మొదటి పేజీ తరువాయి...**

గురవారెడ్డి ఫిర్యాదు సీబీఐ చర్యలు తీసుకుంది. ఐపీఎల్ 2025 సమయంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ జగన్మోహన్ రావుపై బహిరంగ విమర్శలు చేసింది. ముఖ్యంగా కార్పొరేట్ బాక్స్‌లోని టికెట్ల విషయంలో గందరగోళం నెలకొంది. కాంప్లిమెంటరీ టికెట్ల విషయంలో జగన్మోహన్‌రావు బ్లాక్‌మెయిల్‌కు పాల్పడినట్లు విచారణలో తేలింది. తాము చెప్పినట్లు వినకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని సన్‌రైజర్స్ ఫ్రాంఛైజీని బెదిరించారని సీఐడీ విచారణలో బయటపడింది. “ఉచిత టికెట్ల కోసం హెచ్‌సీఏ నుంచి బెదిరింపులు, బ్లాక్‌మెయిల్‌లు వస్తున్నాయి. దాంతో తీవ్ర ఆందోళన చెందుతూ ఈ లేఖ రాస్తున్నాం. 12 సంవత్సరాలుగా హెచ్‌సీఏతో కలిసి చేస్తున్నాం. కానీ గత రెండు సీజన్ల నుంచే ఈ వేధింపులు ఎదురవుతున్నాయి. ఒప్పందం ప్రకారం హెచ్‌సీఏకు 10 శాతం కాంప్లిమెంటరీ టికెట్లు కేటాయిస్తున్నాం. 50 సీట్లున్న ఎఫ్ 12ఏ కార్పొరేట్ బాక్స్ టికెట్లు కూడా అందులో భాగమే. కానీ ఈ ఏడాది అదనంగా మరో బాక్స్‌లో 20 టికెట్లు కేటాయించాలని అడిగారు. మాట్లాడుదాం అని చెప్తే.. ఎఫ్ 3 బాక్స్‌కి తాళం వేశారు. అదనంగా 20 టికెట్లు ఇస్తే తప్ప తెరవమంటూ బెదిరించారు” అంటూ సన్‌రైజర్స్ మేనేజర్ శ్రీనాథ్ అప్పట్లో లేఖ రాశారు. ఈ లేఖ తర్వాతే జగన్మోహన్‌రావుపై విచారణ మొదలై ఇప్పుడు ఏకంగా కటకటాల వెనక్కి వెళ్లాల్సి వచ్చింది.

# గాజాలో మళ్లీ భీకర దాడులు

**న్యూఢిల్లీ, జులై 10 (నమస్తే ఉదయం)**

గాజా స్ట్రిప్‌లో మరోసారి భయానక వాతావరణం నెలకొంది. ఇజ్రాయెల్ భద్రతా దళాలు తాజాగా జరిపిన వైమానిక దాడుల్లో కనీసం 40 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిలో అనేక మంది తీవ్రంగా గాయపడ్డారని, వారికి ఆసుపత్రుల్లో చికిత్స అందిస్తున్నామని స్థానిక ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. హమాస్‌ను పూర్తిగా అంతం చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ ఈ దాడులను తీవ్రతరం చేసింది.

ఒకవైపు ఈ హింస కొనసాగుతుండగానే, మరోవైపు యుద్ధాన్ని ముగించేందుకు దౌత్యపరమైన ప్రయత్నాలు జరుగుతున్నాయి. గత 21 నెలలుగా సాగుతున్న ఈ యుద్ధానికి ముగింపు పలకాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆయన ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో రెండు రోజుల వ్యవధిలో రెండుసార్లు వైట్‌హౌస్‌లో సమావేశమయ్యారు. బందీల విడుదల, కాల్పుల విరమణ ఒప్పందంపై సుదీర్ఘంగా చర్చించారు.

గాజాలో 60 రోజుల పాటు కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ అంగీకరించిందని, ఈ సమయంలో శాశ్వత శాంతి కోసం ప్రయత్నిస్తామని ట్రంప్ తెలిపారు. ఖతార్, ఈజిప్ట్ మధ్యవర్తిత్వంతో తుది ప్రతిపాదన సిద్ధమవుతోందని, మిడిల్‌ఈస్ట్ శ్రేయస్సు కోసం హమాస్ దీనికి అంగీకరిస్తుందని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే, గాజాపై యుద్ధాన్ని శాశ్వతంగా ఆపితేనే ఎలాంటి ఒప్పందానికైనా అంగీకరిస్తామని హమాస్ స్పష్టం చేసింది. దీంతో చర్చల్లో ఎలాంటి పురోగతి కనిపించడం లేదు.

# ఐదేళ్లు నేనే ముఖ్యమంత్రి

**మొదటి పేజీ తరువాయి...**

కర్ణాటక ముఖ్యమంత్రి పదవి మార్పుపై కొంతకాలంగా కొనసాగుతున్న ఊహాగానాలకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఒక్క ప్రకటనతో తెరదించారు. రాష్ట్రానికి ఐదేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని ఆయన స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి పదవిని అప్పగించేందుకు తనను రాజీనామా చేయమని అధిష్ఠానం కోరినట్లు వస్తున్న వార్తలను ఆయన ఖండించారు.ఒక జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సిద్ధరామయ్య మాట్లాడుతూ, “ముఖ్యమంత్రి పదవిలో పూర్తి ఐదేళ్లు నేనే ఉంటాను. ఈ విషయాన్ని జులై 2వ తేదీన డీకే శివకుమార్ సమక్షంలోనే స్పష్టం చేశాను. ఆయన కూడా ముఖ్యమంత్రి పదవికి పోటీదారుడే, అందులో తప్పేమీ లేదు. అయితే ‘ప్రస్తుతం కుర్చీ ఖాళీగా లేదు’ అని ఆయనే అన్నారు కదా” అని సిద్ధరామయ్య గుర్తు చేశారు. డీకే శివకుమార్‌కు మద్దతు ఇచ్చే కొంతమంది ఎమ్మెల్యేలు ఉన్నారని ఆయన అంగీకరించారు.రెండున్నరేళ్ల తర్వాత ముఖ్యమంత్రి మార్పు ఉంటుందనే అంశంపై అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, తమకు ఎటువంటి సూచనలు ఇవ్వలేదని ఆయన అన్నారు. అదే సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కూడా ఆయన స్పందించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పటిష్టంగానే ఉందని, నిధుల కొరత లేదని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను, ముఖ్యంగా ఈడీని కాంగ్రెస్ నాయకులను లక్ష్యంగా చేసుకుని దుర్వినియోగం చేస్తోందని ఆయన ఆరోపించారు.



అనుమతులు లేకుండా నిర్మించిన ఇంటిని సీజ్ చేస్తున్న టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీదర్

# అనుమతులు లేకుండ అత్తాపూర్‌లో నిర్మించిన ఇల్లు సీజ్

బుద్వేల్, జూలై 10 (నమస్తే ఉదయం): అత్తాపూర్ లో అనుమతి లేకుండ నిర్మించిన ఇల్లును గురువారం జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ టౌన్ ప్లానింగ్ విభాగం ఏసీపీ శ్రీధర్ సీజ్ చేశారు. వివరాలను రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె రవి కుమార్ వెల్లడించారు. అత్తాపూర్ లో బాల్ రెడ్డి అనే వ్యక్తి 120 గజాలలో ఇళ్లు నిర్మించాడు. ఇల్లు నిర్మించిన స్థలంలో కొంత స్థలం నాది అని ఎ. శేఖర్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. ఇదే విషయమై కోర్టుకు వెళ్లాడు. కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు బాల్ రెడ్డి నిర్మించిన ఇంటిని సీజ్ చేయడం జరిగిందన్నారు. సర్కిల్ పరిధిలో ఇండ్లు నిర్మించేవారు అనుమతులు తీసుకుని ఇళ్లు నిర్మించుకోవాలన్నారు. లేనట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకుం టామన్నారు.




# ఎస్సీ వసతి గృహ విద్యార్థులకు గ్రంథాలయ పుస్తకాల పంపిణీ

కొత్తకోట: (నమస్తే ఉదయం) కొత్తకోట మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహం లో గడిచిన విద్యా సంవత్సరంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కమిషనర్ క్షితిజ సందర్శించడం జరిగిందని ఆ కార్యక్రమంలో విద్యార్థులు లైబ్రరీ పుస్తకాలను కోరడంతో విద్యార్థుల కోరిక మేరకు కమిషనర్ గ్రంథాలయ పుస్తకాలను సరఫరా చేశారని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఏం.మల్లికార్జున్ తెలియజేశారు. గురువారం మంచినీళ్ల వాటర్ బాటిల్స్, పాదరక్షలు, నోట్ పుస్తకాలు, స్కూల్ యూనిఫాములను వసతిగ గృహ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం పంపిణీ చేస్తున్నటు వంటి ఈ యొక్కఅన్ని రకాలపుస్తకాలను,వస్తువులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ప్రవర్తనతో క్రమశిక్షణగా విద్యాభ్యాసం కొనసాగించి సమాజంలో గౌరవపదంగా జీవించి దేశ సమైక్యత భావాన్ని పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జె. మల్లేశం సహాయ అధికారి, ఎస్ .సంతోష్ కుమార్ వసతి గృహ సంక్షేమ అధికారి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# షేక్ హసీనాను అప్పగించండి

**భారత్‌కు బంగ్లాదేశ్ ప్రభుత్వం మరోసారి విజ్ఞప్తి**

**న్యూఢిల్లీ, జులై 10 (నమస్తే ఉదయం)**



భారత్‌లో ఆశ్రయం పొందుతున్న తమ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనాను వెంటనే తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం మరోసారి విజ్ఞప్తి చేసింది. ఈ విషయంలో భారత్ తన మనస్సాక్షితో వ్యవహరించి సముచిత నిర్ణయం తీసుకోవాలని సూచించింది. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహ్మద్ యూనస్ కార్యాలయం ఈ మేరకు సామాజిక మాధ్యమం ద్వారా ఒక ప్రకటన విడుదల చేసింది.

“షేక్ హసీనాను అప్పగించాలని మేం పదేపదే అభ్యర్థిస్తున్నప్పటికీ, భారత్ నుంచి స్పందన కరవైంది. ఈ అంశాన్ని మరింత జాప్యం చేయడం సముచితం కాదు” అని యూనస్ ప్రభుత్వం ఆ ప్రకటనలో స్పష్టం చేసింది. మానవత్వానికి వ్యతిరేకంగా తీవ్ర నేరాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తికి భారత్ వంటి ప్రజాస్వామ్య దేశం ఆశ్రయం కల్పించడం సబబు కాదని హితవు పలికింది. చట్టం ముందు ఎంతటి శక్తిమంతులైనా సమానులేనని, బాధితులకు న్యాయం జరగాల్సిందేనని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పౌరులను ఉద్దేశపూర్వకంగా హత్య చేసిన వారిని ప్రాంతీయ బంధాలు లేదా రాజకీయ నేపథ్యం కాపాడలేవని తేల్చి చెప్పారు. చట్టబద్ధ పాలన, ప్రజాస్వామ్య సమగ్రత వంటి ఉమ్మడి విలువల పట్ల భారత్ గౌరవం ప్రదర్శించాలని యూనస్ ఆ ప్రకటనలో కోరారు.

గత సంవత్సరం విద్యార్థుల ఆందోళనల కారణంగా అధికారం కోల్పోయిన షేక్ హసీనా, ఆగస్టు 5 నుంచి భారత్‌లో తలదాచుకుంటున్నారు. నిరసనల సందర్భంగా ఆమె పార్టీ అవామీ లీగ్ మద్దతుదారులు, మైనారిటీ వర్గాలపై దాడులు జరిగాయి. ఈ అల్లర్లలో దాదాపు 1400 మంది మరణించారని ఐక్యరాజ్యసమితి పేర్కొంది. అనంతరం బంగ్లాదేశ్‌లో అధికారంలోకి వచ్చిన యూనస్ ప్రభుత్వం, హసీనాపై హత్యతో సహా పలు కేసులు నమోదు చేసింది. ఇదివరకే ఒక కోర్టు ధిక్కరణ కేసులో అక్కడి అంతర్జాతీయ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఆమెకు ఆరు నెలల జైలు శిక్ష విధించింది. ఈ నేపథ్యంలో ఆమెను స్వదేశానికి రప్పించేందుకు బంగ్లా ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది.

# మై ఆటో ఈస్ సేఫ్ అని రాసి ఉన్న ఆటోలలోనే ప్రయాణించాలి





మై ఆటో ఈస్ సేఫ్ యాప్ గురించి అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

బుద్వేల్, జూలై 10 (నమస్తే ఉదయం) : మై అటో ఈస్ సేఫ్ అనే స్టిక్కర్ ఉన్న ఆటోలో మాత్రమే ప్రయాణికులు ప్రయాణం చేయాలని, అలాంటి ఆటోల వివరాలు యాప్ లో ఉంటాయని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ ఎ. బాలజీ, ఇన్స్ పెక్టర్ సీహెచ్ రాజు లు తెలిపారు. గురువారం ఆటో డ్రైవర్లకు రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు మై ఆటో ఈస్ సేఫ్ యాప్ గురించి అవగాహన కల్పించారు. ఆటో లు నడిపించే డ్రైవర్లు ఆటో యొక్క ఆర్సీ, డ్రైవింగ్ లైసెన్సు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను తీసుకుని రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఈ యాప్ ను చేయించుకోవాలన్నారు. మోటారు వాహనాల చట్టం రూల్ 269, 270 ప్రకారం ఇది తప్పని సరి అన్నారు. మై ఆటో సేఫ్ స్టిక్కర్ ను ఆటో లో మూడు చోట్ల అతికించాల్సి ఉ ఒటుం దన్నారు. సిక్కర్ ను స్మార్ట్ ఫోన్లో స్కాన్ చేసినప్పుడు అటో డ్రైవర్ యొక్క పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు. ఎలాంటి అనుమానం వచ్చిన ఆ యాప్ ద్వారా పోలీసులకు ఆటో డ్రైవర్ పై ఫిర్యాదు చేయవచ్చన్నారు. మై ఆటో సేఫ్ అని సిక్కరు లేని ఆటోలో ప్రయాణికులు ప్రయాణిం చవద్దన్నారు. రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రతి ఆటో కు ఈ యాప్కు సంబందించిన స్టిక్కర్ ను అంటించుకోవాల్సిందేనన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ ఎస్. వెంకటేశ్ లు పాల్గొన్నారు.



బోనాలకు ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్ కు వినతి పత్రం అందచేస్తున్న బీ ఆర్ ఎస్ నాయకులు ఎస్ వెంకటేశ్ తదితరులు

## బోనాలకు ఏర్పాట్లు చేయాలి

బుద్వేల్, జూలై 10 ( నమస్తే ఉదయం): బోనాల ఉత్సవాలకు మైలార్ వుపల్లి డివిజన్ పరిధిలోని అన్ని బస్తీలలో ఏర్పాట్లు చేయాలని ఆ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేశ్ కోరారు. గురువారం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాలను బీఆర్ఎస్ నాయకులు అక్కెం రాఘవేందర్ యాదవ్, భూదేవి, ఎడ్లకాడి సూర్యం, కొంపల్లి జగదీశ్ లతో కలసి డిప్యూటీ కమిషనర్ కె రవి కుమార్ కు అందజేశారు. బోనాలకు రోడ్లను బాగు చేయాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, డే లైట్లను పెట్టాలన్నారు.

**నర్సబాయి కుంటను సుందరీకరించాలి**

మార్కండేయనగర్, బాబుల్ రెడ్డినగర్ ను ఆనుకుని ఉన్న నర్సబాయి కుంట ను సుందరీకరిం చాలని వెంకటేశ్ బృందం డిప్యూటీ కమిషనర్ ను కోరింది. నర్సబాయి కుంటను పార్కుగా అభివృ ద్ధి చేయాలన్నారు. ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేయాలన్నారు.

**రోడ్డు ఆక్రమణలను తొలగించాలి**

సాయిబాబానగర్ ఇందిరాగాంధీ విగ్రహం నుంచి శివరాంపల్లి రైల్వే స్టేషన్ వరకు ఉన్న 100 ఫీట్ల రోడ్డును ఆక్రమించి వాణిజ్య దుకాణాలను ఏర్పాటు చేశారన్నారు. రోడ్డు ఆక్రమణలను తొలగించి ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండ చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేశ్ ముదిరాజ్, సునీల్, శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భర్తను హత్య చేసిన భార్య అరెస్ట్

బుద్వేల్, జూలై 10(ప్రబాత ఉదయం) : తాగి వేధిస్తున్నాడనే కోపంతో బుధవారం వట్టెపల్లి సైఫీ కాలనీలో నిద్రలో ఉన్న భర్తను బండరాయి తో మోది హత్య చేసిన భార్య షేక్ ఫరీదా(32) ను గురువారం మైలార్దేవుపల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. భర్త వేదిం పులను భరించలేకనే హత్య చేశానని ఫరీదా పోలీసుల ముందు ఒప్పుకుంది. న్యాయమూర్తి ఆదేశాల మేరకు ఫరీదాకు 14 రోజుల రిమాండ్ విధించినట్లు తెలిసింది.



షేక్ ఫరీదా



జీహెచ్ఎంసీ అడిషనల్ కమీషనర్ (పారిశుధ్యం) సీ ఎన్ రఘు ప్రసాద్ కు వినతి పత్రం అందచేస్తున్న కె రత్నం, వి జైపాల్ రెడ్డి తదితరులు

## రోడ్లపై పనులు చేసే పారిశుధ్య కార్మికులకు ఏదైన ప్రమాదం జరిగితే జీహెచ్ఎంసీ అధికారుదే భాధ్యత

బుద్వేల్, జూలై 10(నమస్తే ఉదయం) : ప్రధాన రోడ్లపై, డివైడర్ల వద్ద పారిశుధ్య కార్మికులచే వనులు చేయించుకుంటున్నారని, వారికేదైన ప్రమాదం జరిగితే పూర్తి భాధ్యత జీహెచ్ఎంసీ అధికారులదేనని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రత్నం, కార్యదర్శి వనం జైపాలెరెడ్డిలు తెలిపారు. గురువారం జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ ( పారిశుధ్యం) సీఎన్ రఘు ప్రసాద్ ను కలసిన వారు వినతి పత్రం అం దజేశారు. గ్రేటర్ పరిధిలో పారిశుధ్య సిబ్బంది కి 15 క్యాజువల్ లీవులు ఇస్తామని చెప్పిన అధికారులు వాటిని బచ్చితంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు మద్దిలేటి పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ సర్కిల్లో గురు పూర్ణిమ వేడుకలు

బుద్వేల్, జూలై 10 (నమస్తే ఉదయం): శివరాంపల్లి శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో గురువారం గురు పూర్ణిమ (వ్యాస పూర్ణిమ) కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ సరస్వతీ శిశు మం దిర్ పాఠశాల అధ్యక్షులు పెండ్యాల చంద్రమోహన్ సరస్వతీ మాత చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గురువులను, పెద్దలను సన్మానించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. గురువు అంటే దైవంతో సమానం అన్నారు. అందుకే గురు బ్రహ్మ, గురు విష్ణు, గురు దేవో మహేశ్వర అని పెద్దలు చెబుతారన్నారు. నేటి విద్యార్థులు తమ తల్లిదండ్రులను, పెద్దలను, గురువులను సన్మానించి వారి మాటలు వినాలన్నారు. ఈ కార్యక్రమం లో కె. బాలక్రిష్ణ, కె. భీమ్ రెడ్డి, హారతి చక్రపాణి, శీలం సంతోష్ జె.ఆనిల్, కె. బాల వంశీకృష్ణ లు పాల్గొని గురు పూర్ణిమ గురించి వివరించారు.




సరస్వతీ దేవి చిత్ర పటానికి పూల మాలలు వేస్తున్న పెండ్యాల చంద్రమోహన్

**వివిధ బస్తీలలో**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్ గూడ, అత్తాపూర్ గణేశనగర్, కాటేదాన్, రాజేంద్రనగర్, బుద్వేల్, ప్రేమాపతి పేట్ తదితర బస్తీలలో గల పాఠశాలలో, యువజన సంఘాలలో, రాజకీయ పార్టీల కార్యాలయాలలో గురు పూజోత్సవం కార్యక్రమాలను నిర్వహించారు.

## ఉద్యోగుల కోసం ఆలొచించే గొప్ప నాయకుడు డాక్టర్ ఎస్ఎం హుస్సేనీ ముజీబ్



డాక్టర్ ఎస్ ఎం హుస్సేనీ ముజీబ్ ను సన్మానిస్తున్న రాజేంద్రనగర్ తాలూకా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ ఎం శ్రీనివాస్ యాదవ్, తదితరులు



కేక్ కట్ చేస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు


బుద్వేల్, జూలై 10 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ నివాసి, అంచెలంచెలుగా ఎదిగి నేడు టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎదిగిన డాక్టర్ ఎస్ ఎం హూస్సేనీ ముజీబ్ నిరంతరం ఉద్యోగలు సమస్యల కోసం ఆలోచించే గొప్ప నాయకుడని రాజేంద్రనగర్ తాలుకా ఉ ద్యోగ సం ఘాల జేఏసీ చైర్మన్ మజ్జిగ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఎస్ఎం హూస్సేనీ ముజీబ్ జన్మదినం సందర్భంగా గురువారం నగరంలో ఆయనను కలసి భారీ గజమాలతో సన్మానించారు. అంతకు ముదు రాజేంద్రనగర్ ఏ ఆర్ ఐ గేటు వద్ద ఉద్యోగ సంఘాల నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు ఎస్. జయరాం, ఎం.రాజు, ఎస్ యాదయ్య ముదిరాజ్, ఎం. ఎ నయీమ్, జి.అంజయ్య గౌడ్, పోతురాజు యాదయ్య, అనంతరామ్. కాం గ్రెస్ నాయకులు అక్కిరాజు రాదేశ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



యోగా గురువును సన్మానిస్తున్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్

**గురుపౌర్ణమి సందర్భంగా గురువారం యోగ గురూజీ మూల్చాంద్ శర్మను సన్మానించిన యోగ శిక్షకులు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సన్మానించారు.**

**- రాజేంద్రనగర్, జూలై 10(నమస్తే ఉదయం)**



## రాజకీయ గురువు మల్లారెడ్డిని సన్మానించిన విజయ్ కుమార్, కిరణ్ చారిలు

రాజేంద్రనగర్, జూలై 10(నమస్తే ఉదయం)అత్తాపూర్ డివిజన్ బిజెపి మాజీ అధ్యక్షులు శాబాద విజయ్ కుమార్, యువ మోర్చా నాయకులు కె కిరణ్ చారి లో తమ రాజకీయ గురువు చేవెళ్ల పార్లమెంట్ బిజెపి కన్వీనర్ నార గూడెం మల్లారెడ్డిని గురు పౌర్ణమి సందర్భంగా సన్మానించారు.మల్లారెడ్డి నేతృత్వంలో బీజేపీలో చేరి దేశభక్తితో ధర్మ నిబద్ధతతో పార్టీ నియమ నిబంధనలు పాటిస్తూ అంచలంచెలుగా ఎదిగిన కార్యకర్తల్లో మేము ఉండడం ఆనందకరమని అత్తాపూర్ డివిజన్ పూర్వ అధ్యక్షుడు సాబాద విజయ్ కుమార్ , కిరణ్ చార్యులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సోల్కర్ రెడ్డి, శ్రీశైలం ,రవీందర్ రెడ్డి, కాకులారం కృష్ణ, రాజు పైల్వాన్ ,సాయి యాదవ్, వెంకటేష్ ,విజయ్ రావుత్, తదితరులు పాల్గొన్నారు.



**అత్తాపూర్ పిల్లర్ నెంబర్ 122 వద్ద వరుసగా ఉన్న పోలీస్ వాహనాలు. అది చూసి బందోబస్తు కోసం ఆ వాహనాలు అక్కడ ఉన్నాయనుకుంటే పప్పులో కాలు వేసినట్లే. ఆ వాహనాలలో మైనర్ రీపేర్లు ఉండటంతో అత్తాపూర్ లోని మెకానిక్ షెడ్ క్కు తీసుకువచ్చి అలా రోడ్డుపై నిలబెట్టారు. రెండు రోజులుగా అత్తాపూర్ రోడ్డులో పోలీస్ వాహనాలు ఉండటం చూసి ప్రజలు ఎందుకులా ఉంటున్నాయి అని చర్చించుకోవడం కనిపించింది.**

**- బుద్వేల్, నమస్తే ఉదయం.**



## గురువులను దైవ సమానులుగా భావించాలి

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. రజని**

కొత్తకోట, జూలై 10(నమస్తే ఉదయం)గురువులను దైవ సమానులుగా భావించి వారి వారి పట్ల మర్యాదగా గౌరవంగా నడుచుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. రజిని అన్నారు. గురువారం కొత్తకోట మండలంలోని అమడబాకుల గ్రామంలోనీ కస్తూర్బా గాంధీ విద్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ హైస్కూల్ విద్యార్థులకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.రజని మాట్లాడుతూ... గురువులను దైవ సమానులుగా భావించాలని సూచించారు. విద్యార్థులందరూ నూతన పుస్తక పఠనం చేయడం దినచర్యలో భాగంగా అలవాటు చేసుకోవాలని సూచించారు. పంచతంత్రం, బేతాళ విక్రమార్క, తెనాలి రామకృష్ణ వంటి పుస్తకాలను చదవడం వలన మానసిక ఉల్లాసంతో పాటు సమయస్ఫూర్తి జ్ఞానాన్ని కూడా పెంపొందించుకోవచ్చని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు ఏర్పడిన న్యాయపరమైన సమస్యలను ఎవరైనా విద్యార్థులు చదువు మాని బాల కార్మికులుగా మారిన ఆ విషయాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకువచ్చే విధంగా లీగల్ లిటరసీ క్లబ్ ను ప్రారంభించి టీచర్ కోఆర్డినేటర్ గా ధనుంజయ్ గౌడ్ , స్టూడెంట్ రేప్రెంసేటాటివ్ గా వేణు, శ్రీమాన్, విద్య, శ్రీవాణి ని విద్యార్థులను నియమించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ లాయర్ కృష్ణయ్య, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**గద్వాల్ ఎస్పీ టి. శ్రీనివాస్ రావు**

**మత్తు పదార్థాలపై వ్యాసరచన పోటీ విజేతలకు బహుమతుల ప్రదానం**

**మత్తు పదార్థాల వ్యతిరేక పోరాటానికి యువతే మార్గదర్శకులు!**

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 10(నమస్తే ఉదయం)మత్తు, మాదక ద్రవ్యాల వాడితే కాటికి పయనం ప్రారంభమైనట్టేనని ఎస్పీ టి.శ్రీనివాస్ రావు హెచ్చరించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జూన్ 26న జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం గద్వాల ఎంఏఎల్ డి కళాశాలలో మత్తు పదార్థాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలకు గురువారం ఎంఏఎల్ డి కళాశాలలో బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస్ రావు హాజరయ్యారు. ముందుగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రసంగిస్తూ" ఈరోజు యువత భవిష్యత్‌ను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడుకోవాలన్నారు. యువత పోలీస్ వ్యవస్థలో భాగస్వాములై మత్తు పదార్థాల నిర్మూలనకు తోడ్పడాలంటూ ఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి చెప్పారు. క్రమశిక్షణ గురించి టెండూల్కర్ ఐవినోద్ కంబ్లీ మరియు శుభమన్ గిల్ ఐప్రీథ్వీ షా ల నిజజీవితం ఉదాహరణ తీస్కొని చక్కటి ప్రసంగం ఇచ్చారు. అలాగే విద్యార్థిని లకు తన తోటి కొత్త ఉమెన్స్ ఆఫీసర్స్ ని చూపించి చదుకుంటే రేపు మీరు ఇలాంటి గొప్ప గొప్ప స్థానాల్లో ఉంటారని చెప్పారు. చదువు, ఆరోగ్యంపై దృష్టిపెట్టాలని, ఎవరి ప్రోత్సాహం వల్లనైనా మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును కోల్పోవద్దని హెచ్చరించారు.అనంతరం విజేతలుగా నిలిచిన వారికి జిల్లా ఎస్పీ చేతుల మీదిగా బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించారు. పోటీల్లో గెలిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు, మెడల్స్, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చివర్లో విద్యార్థిని విద్యార్థులతో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రమాణం తీస్కొని తమ వాట్సాప్ స్టేటస్ లో పోస్ట్ చేయాలనీ ఎస్పీ చెప్పడం విశేష ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఎంఏఎల్ డి కళాశాలల ప్రిన్సిపాల్ ఖలందర్ పాషా, ప్రియదర్శిని మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మీనాక్షి, గద్వాల సర్కిల్ ఇన్స్పెక్టర్ టంగుటూరు శ్రీను, ఎస్ఐ కళ్యాణ్ కుమార్, ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, మహిళా ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, ఆద్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





## తండ్రి జ్ఞాపకార్థం.. స్టీల్ ప్లేట్లు పంపిణీ

గద్వాల ప్రతినిధి, జూలై10(నమస్తే ఉదయం) ధరూర్ మండలం ఎంపీయూపీఎస్ లో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న పరుమాల రేవతి.. తన తండ్రి పరమాల నాగరాజు జయంతిని పురస్కరించుకొని గురువారం ఆయన జ్ఞాపకార్థంగా తాను చదువు చెప్తున్న పాఠశాలలోని విద్యార్థులకు స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు. విద్యార్థలకు పండ్లు, మిఠాయిలు అందజేశారు.తన తండ్రి పరమాల నాగరాజు జ్ఞాపకార్థం ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాని, కుటుంబ సభ్యుల సహకారంతో ఇప్పటి వరకు పేద విద్యార్థుల చదువుకు ఉన్నంతలో చేతనైన సాయం చేస్తున్నాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, మాజీ సర్పంచ్ గణపతిరెడ్డి,ఉపసర్పంచ్ రవి, అంగన్ వాడి టీచర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## పీఎంజేజేబి చెక్కు పంపిణి

కేటిదొడ్డి, జూలై 10(నమస్తే ఉదయం)కేటొదొడ్డి మండలంలోని కుచినెర్ల గ్రామానికి చెందిన తిమ్మప్ప అనారోగ్యంతో మృతి చెందడంతో ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకం కిందా మంజూరైన చెక్కును గురువారం గద్వాల పోస్ట్ ఆఫీస్ ఏఎస్పీ రవికుమార్, ఐపీపీబి మహబూబ్ నగర్ బ్రాంచ్ మేనేజర్ సజ్జన్ చేతుల మీదుగా లబ్దిదారుడు మల్లేష్ కు అందజేశారు. రూ.436లతో పీఎంజెజెబీవై పాలసీ చేసుకోవడంతో నామిని కి రెండు లక్షల రూపాయల చెక్కు పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకం కిందా రూ.436 చెల్లిస్తే రూ.2లక్షల ఇన్సురెన్స్ లభిస్తుందన్నారు. అలాగే రూ.565తో యాక్సిడెంటల్ పాలసీలో రూ.10, లక్షల భీమా వర్తిస్తుందన్నారు. సుకన్య సమృద్ధి యోజన, పిపీఎఫ్ ఖాతా, రికరింగ్ డిపాజిట్, పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్ మొదలగు పథకాలు అందుబాటులో ఉన్నాయని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జనార్దన్ రెడ్డి, మాజీ సర్పంచ్ హైమావతి, మాజీ వైఎస్ ఎంపీపీ రామకృష్ణనాయుడు, ఎంఓ ఆర్ సుధాకర్, మాచర్ల ఎస్ పీఎం, బీపీఎంలు, ఏబీపీఎంలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ ఎంకప్ప పూజారీ ఆద్వర్యంలో గురు పూజా భోగ్ భండార్

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై10(నమస్తే ఉదయం)శ్రీసంత్ సేవాలాల్ దేవాలయం పూజారి శ్రీ ఎంకప్ప పూజారి అద్వర్యంలో గురు పూర్ణిమ మహోత్సవ కార్యక్రమాన్ని గురువారం మహారాష్ట్ర మహూర్ లోని పెన్ గంగ నది ఒడ్డున ఉన్న పౌరా దేవి శక్తి పీఠంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సంసర్భంగా భోగ్ భండారో కార్యక్రమాన్ని నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్ బోధనలను గుర్తు చేసుకుని వారి మార్గంలో నడవడానికి ప్రయత్నించాలని ఎంకప్ప పూజారీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ఏం రవి నాయక్, ఉపాధ్యక్షుడు ఎన్ రవి నాయక్ ఆధ్వర్యంలో దాదాపుగా 200 మంది గద్వాల జిల్లా నుండి మరియు కర్ణాటక జిల్లా నుండి గురుపూర్ణిమ హాజరు కావడం జరిగింది.



## కొత్త ఎస్టీపీ నిర్మాణ పనుల పరిశీలన

**జంట జలాశయాల పరిధిలో 4 ఎస్టీపీలను సందర్శించిన ఎండీ అశోక్ రెడ్డి**

హైదరాబాద్, జూలై 10(నమస్తే ఉదయం) జంట జలాశయాలలోకి మురుగు చేరకుండా పరిరక్షించడంకోసం కొత్తగా చేపట్టిన 4 ఎస్టీపీల నిర్మాణ పనులను గురువారం జలమండలి ఎండీ అశోక్ రెడ్డి పరిశీలించారు. సీవరేజీ ట్రీట్మెంట్ ప్లాంట్ ల(ఎస్టీపీల) నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఎండీ అశోక్ రెడ్డి పేర్కొన్నారు.మొదటగా కొత్వాల్ గూడ ఎస్టీపీ నిర్మాణ పనులను పరిశీలించి.. వేగవంతం చేయమని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఎస్టీపీకి కేటాయించిన భూమిని చుట్టూ ఫెన్సింగ్ చేసి, సరిహద్దులను సరిచూసుకోవాలని సూచించారు. అలాగే, సీవరేజ్ మాస్టర్ ప్లాన్లో భాగంగా కలవని, జీఓ-11 పరధిలో రాని ప్రాంతాన్ని గుర్తించి.. 2050 సంవత్సరం వరకు ఉత్పన్నమయ్యే మురుగును అంచనా వేసి దానిని శుద్ధి చేయడానికి అవసరమయ్యే ఎస్టీపీల నిర్మాణం.. తదితర అంశాలను అధ్యయనం చేయాలని అధికారులను సూచించారు. అలాగే నిర్మాణ సమయంలో కార్మికుల భద్రతకు పెద్దపీఠ వేయాలని, తప్పనిసరిగా రక్షణ చర్యలను పాటించాలని అన్నారు. అనంతరం నాగిరెడ్డగూడ ఎస్టీపీలను పరిశీలించిన సమయంలో.. స్థానికులు ఎండీని కలిసి ఎస్టీపీకి ఆనుకుని గతంలో రహదారి ఉండేదని, దానిని అలాగే ఉండేలాగా చర్యలు తీసుకోవాలని కోరారు. దానికి స్పందించిన ఎండీ.. స్థానిక రెవెన్యూ అధికారులను పిలిచి, పంచనామా చేసి తగు నిర్ణయం తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. జంట జలాశయాల పరివాహక ప్రాంతమైన కొత్వాల్ గూడ, కావ్వగూడ, శంషాబాద్, నాగిరెడ్డిగూడ, అజీజ్ నగర్, బీ. నాగిరెడ్డిగూడ, హిమాయత్ నగర్, చిల్కూర్, మొయినాబాద్, జన్వాడ, మీర్జాగూడ, మియాఖాన్ గడ్డ, శంకర్పల్లి తదితర ప్రాంతాలలో ఉత్పన్నమవుతున్న మురుగు ఈ జలాశయాలకు చేరే అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో నిర్మాణాల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున మరింత మురుగు పెరిగితే జలాశయాలు కలుషితం అయ్యే అవకాశం ఉందని, దానిని నివారించడానికే ఈ 4 ఎస్టీపీల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు.అలాగే, ఈ ఎస్టీపీలను వచ్చే ఏడాది మార్చి నాటికి నిర్మాణం పూర్తి చేయాలని నిర్మాణ సంస్థను ఎండీ ఆదేశించారు.హైదరాబాద్ మహానగరం, ఓఆర్ ఆర్ లోపల 100 శాతం మురుగునీటి శుద్ధి లక్ష్యంగా.. జలమండలి 31 కొత్త ఎస్టీపీల నిర్మాణం పూర్తిచేసి, ప్రారంభించి.. అమృత్-2.0 పథకంలో భాగంగా మరో 39 ఎస్టీపీలను నిర్మాణానికి రూపకల్పన చేసిన విషయం తెలిసిందే. అలాగే వీటితోపాటు జంట జలాశయాలైన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ లలోకి మురుగునీరు చేరకుండా మొత్తం 20 ఎమ్మెల్డీల సామార్థ్యంతో మరో 4 ఎస్టీపీలను నిర్మించడానికి తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించి పనులు ప్రారంభించింది.అందులో భాగంగా రూ. 82.23 కోట్లతో కొత్వాల్ గూడ 6 ఎమ్మెల్డీ, నాగిరెడ్డిగూడ 5 ఎమ్మెల్డీ, హిమాయత్ నగర్ 5 ఎమ్మెల్డీ, జన్వాడ 4 ఎమ్మెల్డీల సామార్థ్యం కలిగిన ఎస్టీపీలను నిర్మించి, జంట జలాశయాలలోకి మురుగు చేరకుండా మళ్లించి శుద్ధి చేస్తారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్, ఎస్టీపీల అధికారులతోపాటు నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మృదంగం విధ్వాంసులు జయకుమార్ పదవి విరమణ






పదవి విరమణ చేసిన జయ కుమార్ తో ప్రిన్సిపాల్, లెక్చరర్, విద్యార్థినీ విద్యార్థులు

మెహదీపట్నం, జూలై 10(నమస్తే ఉదయం) నగరంలోని మెదీపట్నం గుడిమల్కాపూర్ లో గలశ్రీ అన్నమాచార్య సంగీత కళాశాల లో మృదంగం విధ్వాంసులు గా పనిచేస్తున్న జయ కుమార్ పదవీ విరమణ చేశారు. గురువారం పదవి విరమణ చేసిన జయ కుమార్ ను అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు సన్మానించారు. జయ కుమార్ ను సన్మానించిన వారిలో ప్రిన్సిపాల్ వరలక్ష్మి, అధ్యాపకులు జై కిసాన్, చింతామణి, సునీత కాంతారావు, శ్రీనివాస్, సుశీల తదితరులు ఉన్నారు.



టీటీడీ కళామందిర్‌లో భజన చేస్తున్న రామాపురం గ్రామస్తులు

## తిరుమల తిరుపతి దేవస్థానంలో భజనలు చేసిన రామాపురం గ్రామ భక్త మండలి

గద్వాల,జులై 10(నమస్తే ఉదయం) జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల పరిధిలోని రామాపురం గ్రామ శివకేశవ భజన మండలి భక్తులు గురువారము తిరుమల తిరుపతి దేవస్థానంలో భజనలు చేశారు. గురు పౌర్ణమి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో అఖండ హరినామ సంకీర్తనలో భాగంగా శివ కేశవ భజన మండలి భక్తులు భజన చేసినట్టు, తిరుమలలో జరిగే అఖండ హరినామ సంకీర్తనలు ప్రతి సంవత్సరము నియమ నిష్టతతో స్వామివారి సన్నిధిలో భజనలు చేస్తామని అక్కడ భజనలు చేయడం వల్ల తమ జీవితం ధన్యమైనట్లు భావిస్తామని, ఈ భజన మండలి లో రామాపురం గ్రామానికి చెందిన 15 మంది భక్త మండలి భక్తులం భజన చేస్తామని, స్వామివారి దగ్గర భజన చేయడం వల్ల తమ మనసు పులకిస్తుందనీ ఈ సందర్భంగా భజన భక్తులు అన్నారు. రామాపురం గ్రామ శివ కేశవ భజన మండలి భక్తులు తిరుమల తిరుపతిలో భజనల్లో చేయడం వల్ల తమ గ్రామ కీర్తి, ప్రతిష్టలు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ లో కూడా పాగుతాయని భజన చేసిన బృందానికి ఈ సందర్భంగా గ్రామంలో ఉండే ప్రజలతో పాటు మండల తాలూకా జిల్లా స్థాయి ప్రజలు ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# హైదరాబాద్‌లో వివాహిత మిస్సింగ్

**అత్తగారింటి వేధింపులే కారణమంటూ నాగల్ కడ్మూర్ గ్రామంలో మృతురాలి బంధువుల ఆందోళన**





గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 10(నమస్తే ఉదయం )అత్త,మామా, భర్త (మెట్టినింట్లో వేధింపులు) తాళలేక అమరచింత మండలానికి చెందిన ఓ వివాహిత తమిళనాడు రాష్ట్రంలో ఆత్మహత్య చేసుకుందని మృతురాలి బందువులు ఆరోపించారు. మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గద్వాల మండలం కొండపల్లి గ్రామానికి చెందిన కె.మాధవి(28) కి వనపర్తి జిల్లా అమరచింత మండలంలోని నాగల్ కడ్మూర్ గ్రామానికి చెందిన కుర్వ శివతో మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. భర్త శివ హైదరాబాద్ లో సాఫ్ట్ వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తుండడంతో భార్యభర్తలిద్దరు అక్కడే నివాసముంటున్నారు. ఈ క్రమంలో ఈనెల 6న మాధవి తన 11నెలల కుమారుడిని భర్తతో వదలి కనిపించకుండాపోయింది. మాధవి ఆచూకీ తెలియకపోవడంతో భర్త హైదరాబాద్ పహాడి షరీఫ్ పీఎస్ పరిధిలో ఫిర్యాదు చేయగా అదే రోజు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. సోమవారం రోజు తమిళనాడు రాష్ట్రంలో రన్నింగ్ ట్రైన్ లో నుంచి ఓ మహిళ దూకి సూసైడ్ చేసుకోవడంతో అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహం మాధవి దిగా గుర్తించడంతో అక్కడి పోలీసులు భర్త శివకు సమాచారం ఇచ్చినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. తమిళనాడులో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాని కుటుంబ సభ్యులకు అప్పగించారు. అంత్యక్రియల కోసం మృతదేహాని అమరచింత మండలం నాగల్ కడ్మూర్ గ్రామానికి తీసుకవచ్చారు. విషయం తెలుసుకున్న కొండపల్లి గ్రామానికి చెందిన మృత్యురాలి బంధువులు నాగల్ కడ్మూర్ గ్రామానికి చేరుకున్నారు. ఈ క్రమంలో మృతురాలి కుటుంబ సభ్యులతో గ్రామస్తుల మద్య వాగ్వివాదం చోటు చేసుకుంది. ఓ క్రమంలో ఆగ్రహానికి లోనై శివ కుటుంబసభ్యులపై దాడికి దిగేందుకు యత్నించారు. కొద్దిసేపు నాగల్ కడ్మూర్ గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకున్న అమరచింత పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. అత్తాగారింటి వేధింపులు తాళలేక మాధవి ఆత్మహత్య చేసుకుందని, నిందితులను కఠినంగా శిక్షించాలని మృతురాలి కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.



ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి కవిత ను ఆశీర్వదిస్తున్న పురోహితులు

## సాయినాధుని దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి జి. కవిత

కొత్తకోట, జూలై 10(నమస్తే ఉదయం)కొత్తకోట పట్టణ కేంద్రంలో గలశ్రీశ్రీశ్రీ జై గురు దత్తాత్రేయ సంకల్ప సిద్ధిసాయి నాథ ఆలయంలోగురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ, సాయినాథునిదేవరకద్ర ఎమ్మెల్యే, జిల్లా డిసిసి అధ్యక్షులు జి.మధుసూదన్ రెడ్డి సతీమణి జి.కవిత,కాంగ్రెస్ పార్టీ ,జిల్లా, మండల, టౌన్ నాయకులు కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.